# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 89 పేజీలు - 6 శుక్రవారం 21 ఫిబ్రవరి 2025




## తొలి అక్షరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన డిఎస్పీ

**- తొర్రూర్ డివిజన్ డిఎస్పీ కృష్ణ కిషోర్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి20:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ ఆధ్వర్యంలో గురువారం డిఎస్పీ కార్యాలయంలో తొర్రూర్ డివిజన్ డిఎస్పీ కృష్ణ కిషోర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.





## ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు.

- ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్డి పక్షాన సిఎంలు, డిప్యూటి సిఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్


## బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

- కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు
- శ్రీశైలం,సాగర్‌లను ఎపికి అప్పగించి చోద్యం చూశారు
- నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు
- బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్




## వాటామేరకే నీటిని వాడుకుంటున్నాం

- తెలంగాణ నేతల జలదోపిడి ఆరోపణలపై స్పందించిన చంద్రబాబు
- ఏపీ జల దోపిడీకి పాల్పడుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపణ
- కృష్ణా జలాల్లో అధిక నీటిని వాడుకుంటున్నామనే ఆరోపణలను కొట్టిపారేసిన చంద్రబాబు
- వాటా మేరకే నీటిని వినియోగించుకుంటున్నట్లు వెల్లడి



## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

**- కలసి పోరాడుదామని భట్టి పిలుపు**



**తొలి అక్షరం/తిరువనంతపురం,ఫిబ్రవరి20:** యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే

వివరాలు 2లో

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

**☛ఎంపిక చేసిన బిజెపి అగ్ర నాయకత్వం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశ రాజధాని దిల్లీలో భాజపా ప్రభుత్వం కొలువు దీరగా, అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచిన విజేందర్

వివరాలు 2లో



## మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

**☛చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం☛బీఆర్ఎస్ పాలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి20:** కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది.

వివరాలు 2లో



## అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్: కిషన్ రెడ్డి

## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి



## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

**☛కెసిఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు: పిసిసి చీఫ్**

**తొలి అక్షరం/నిజామాబాద్,ఫిబ్రవరి20:** కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు, అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా



కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండించారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56,000 ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు

వివరాలు 2లో

## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు.రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.ద

## మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, ఢిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

## కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు 2నెలలు పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 20:**కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న విచారణ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జరుగుతున్న విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ పక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్‌ఈలకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది.

## కరెంట్‌షాక్‌తో ముగ్గురి మృతి

**తొలి అక్షరం/నిజామాబాద్,ఫిబ్రవరి20:** జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి20:** యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు.

## రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు : డీఎస్పీ

**తొలి అక్షరం/భూపాలపల్లి,ఫిబ్రవరి20:**రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. ఈ హత్య కేసులో ఇంకా ఎవరిని కస్టడీలోకి తీసుకోలేదని చెప్పారు. 'హత్య వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టం. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశాం. రాజలింగమూర్తితో హంతకులకు భూతగాదాలు ఉన్నాయి. హత్యకు ఇతర కారణాల కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నాం'అని డీఎస్పీ వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి భారాస ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యకు గురయ్యారు. ఈ హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీసిన విషయం తెలిసిందే.

# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశ రాజధాని ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

# బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 20:** ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల



కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

### వాటా మేరకే నీటిని వాడుకుంటున్నాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులు ఆంధ్రప్రదేశ్ జల దోపిడీకి పాల్పడుతోందంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. కృష్ణా నదిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక నీటిని వాడుకుంటుందన్న తెలంగాణ నేతల వాదనలో ఎటువంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన వాటా మేరకే నీటిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గోదావరి నదిలో మిగులు జలాలు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలో కలిసే నీటిని మాత్రమే అదనంగా వాడుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జలాల విషయంలో మాత్రం కొంత సమస్య ఉందని, దీనికి సత్వర పరిష్కారం కనుగొనవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోతు ందనే వాదన నమ్మశక్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ గ్రాఫ్ పూర్తిగా కిందపడిపోయి, ఫామ్ హౌజ్‌కే పరిమితం అయిపోయిందని వ్యాఖ్యానిం చారు. 'నీ అల్లుడు, బిడ్డ హరీష్ రావు, కవితలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఇదే మీ పార్టీ పరిస్థితిని అర్థమయ్యేలా చేస్తుంది' అంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అదృశ్యం అవుతుందని,ఆ పార్టీలో తండ్రి, కొడుకు మాత్రమే మిగిలిపోతారని గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

(మొదటి పేజీ తరువాయి)

గుప్తాను పార్టీ ఎంపిక చేసింది. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా పార్టీ తనను ఎంపిక చేయడంపై విజేందర్ గుప్తా హర్షం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు 10 ఏళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. తాజాగా ఆయన అదే సభకు స్పీకర్‌గా ఎంపిక కావడం గమనార్హం.2015లో ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే ఆల్కాలంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న భాజపా ఎమ్మెల్యే అయిన విజేందర్ గుప్తాను అప్పటి స్పీకర్ ఆరోజు సాయంత్రం 4 గంటల వరకు సభ నుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో.. మార్షల్స్ గుప్తాను భుజాలపై ఎత్తుకొని అసెంబ్లీ నుంచి బయటకు తీసుకెళ్లారు. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇదిలాఉంటే.. రామ్‌లీలా మైదానంలో గురువారం వేల మంది ప్రజల సమక్షంలో ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు ఎన్డీయే నేతలు, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. భాజపా పాలిస్తున్న 14 రాష్ట్రాల్లో ఎక్కడా మహిళా ముఖ్యమంత్రి లేకపోవడంతో పార్టీ అధిష్ఠానం రేఖాగుప్తా వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్: కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి,ఫిబ్రవరి20:** రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిలదీశారు. గురువారం యాదాద్రిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. అన్నివర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు నాటకాలాడుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాల్లోనూ బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్నివర్గాల్లోనూ వ్యతిరేకత ఉందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, 20:** నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోద య్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.





## ఘనంగా విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవం

**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 20:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామం MPPS ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు విద్యార్థులని మంచి మార్గంలో నడిపించడానికి ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో తెలిసి వచ్చే రోజు విద్యార్థులు తమ తోటి పిల్లలకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు. వెంకన్న, విజయ్ కిరణ్, లలిత,.శోభ ప్రసాద్,లలిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా ఫిబ్రవరి 20:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా ( TJU) తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ క్యాలెండర్ మరియు డైరీని మహబూబాబాద్ జిల్లా ఎస్పి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో (TJU)) జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా గోవర్ధన్ యాదవ్, ఉపాధ్యక్షులు దొంతు నరసయ్య, సహాయ కార్యదర్శి మట్ల కిషోర్, కోశాధికారి చిలకమారి గురు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పగడాల రామారావు, తేజావత్ రాఘవేంద్ర తదితరులు యొక్క కార్యక్రమాలు పాల్గొనడం జరిగింది.

## పాడిచాన్ పల్లిలో స్వయంపాలన



**తొలి అక్షరం/పాపన్నపేట, ఫిబ్రవరి 20:** మండల పరిధిలోని పొడిచాన్పల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. హెడ్మాస్టర్ గా అఖిల్, కలెక్టర్గా భవాని, డీఈవోగా చరణ్ కుమార్, ఉపాధ్యాయులుగా స్వాతి, కీర్తిక, భరత్, సృజన్, వ్యవహరించారు. వీరి పనితీరును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాజిల్ హుస్సేన్, ఉపాధ్యాయులు వనిత, స్రవంతి ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్ కనకారెడ్డి, దుర్గయ్య, రమేష్ ,నాగరాజు తదితరులు పరిశీలించారు.

## పాపన్నపేట సబ్ డివిజన్ ఏడీఈగా శ్రీనివాస్



**తొలి అక్షరం/పాపన్నపేట ఫిబ్రవరి 20:** పాపన్నపేట సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడీఈ గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్ కార్యాలయంలో పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇదివరకు ఇక్కడ ఇన్చార్జి ఏడీఈ గా పనిచేసిన మోహన్ బాబు మెదక్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటర్ల చూపు ఎటువైపు

- నమోదైన ఓటర్లలో అధిక శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే
- ఓట్ల సరళి పై భిన్నభిప్రాయాల్లో ఉపాధ్యాయ మేధావులు
- రసవత్తరంగా మారుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లు
- ఎమ్మెల్సీ ఎలక్షన్లో కుల ప్రాధాన్యత ఓటర్ల పై అభ్యర్థుల ఫోకస్
- కీలకంగా మారనున్న ప్రభుత్వ ప్రవేట్ ఉపాధ్యాయుల ఓటర్లు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఫిబ్రవరి20:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా నల్గొండ,వరంగల్,ఖమ్మం ఎమ్మెల్సీ ఎలక్షన్ అభ్యర్థుల ఖరారు పూర్తయి ఉపసంహరణ తర్వాత పందొమ్మిది మంది పోటీలో ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి ఇరవై ఏడవ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ కొరకు ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో సదరు అభ్యర్థులు ఎవరికి వారే గెలిచే ధీమాతో ఉన్నట్టు తెలుస్తుంది. ఎమ్మెల్సీల అభ్యర్థులుగా పోటీలో ఉన్నవారు కొందరు గతంలో పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ లో క్రియాశీలక పాత్ర పోషించిన వారు కావడం విశేషం చాల వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి తెలంగాణ ప్రోగ్రెస్ రికగ్నైసేడ్ టీచర్స్ యూనియన్ వరకు పంచాయితీరాజ్ టీచర్స్ యూనియన్ లో పనిచేసిన వారే తర్వాత క్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు అనుసంధానంగా ఆయా రాజకీయ పార్టీల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా ప్రత్యక్షంగానో పరోక్షంగానో బరిలోకి దిగుతున్నారనే చర్చ జరుగుతుంది. **బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓటర్ల మద్దత్తే కీలకం:** మూడు జిల్లాల ఉమ్మడి నల్గొండ,వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి ప్రస్తుతం పన్నెండు జిల్లాల్లో సుమారు ఇరవై ఐదు వేల ఏడు వందల తొంభై ఏడు ఓటర్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఇందులో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు వివిధ విద్యాసంస్థల యాజమాన్యాలకు సంబంధించిన అర్హత కలిగిన ఉపాధ్యాయు ఓటర్లు ఉన్నారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో బీసీ ఉద్యమం కార్యచరణగా మారుతూ బీసీ,ఎస్టి,ఎస్సి,మైనార్టీల కుల ఐక్యత సాధికారత విషయమై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో పై ప్రభావం ఏ మేరకు ఉంటుందో చూడాల్సిందే. గతంలో పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ సంఘం ప్రస్తుత నామకరణం ప్రోగ్రెస్ రికగ్నైసేడ్ టీచర్స్ యూనియన్ నుండి ఎమ్మెల్సీ గా గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రస్తుతం తిరిగి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్న సందర్భంలో వరంగల్,నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని ఎక్కువ శాతం ఈ నియోజకవర్గాల్లో ఉపాధ్యాయ ఓటర్లు బీసీ సామాజిక వర్గం తో పాటు ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు ఉండటం ఈ క్రమంలో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలోని అర్హత కలిగినటువంటి బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ఇతరుల ఓటర్ల మద్దతును కూడబెట్టుకునే ప్రయత్నాలు సదరు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ముమ్మరం చేస్తున్నట్లు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. సదరు అభ్యర్థి బీసీ, ఎస్టీ,ఎస్సీ,మైనార్టీల ఉపాధ్యాయ ఓటర్ల మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందనే ధీమాతో తమ గెలుపు కొరకు కార్యచరణ ప్రారంభించినట్లు తెలుస్తుంది. టీఎస్ యుటిఎఫ్ నుండి తిరిగి తమ అభ్యర్థిత్వాని ఖరారు చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి ప్రస్తుతం తిరిగి ఈ నియోజకవర్గం నుండి మరోసారి పోటీ చేస్తుండటంతో ఉపాధ్యాయుల మేధావులు ప్రభుత్వ ప్రవేట్ వివిధ యాజమాన్యంలోని ఉపాధ్యాయ ఓటర్లు తన వైపు ఉంటుంరనే ధీమాతో ఉనట్టు తెలుస్తోంది. ప్రస్తుత ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ తరఫున బరిలో ఉన్న పింగిలి శ్రీపాల్ రెడ్డి అభ్యర్థికి అనుకూల ఓటర్లతో పాటు కొన్ని సంఘాలు మద్దతు పలకడం తో ఇటీవలి వరకు పిఆర్టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సదరు అభ్యర్థి ఎట్టైనా గెలుపు తమదేనన్న దీమాతో ఉన్నట్టు సమాచారం అదేవిధంగా బిజెపి అనుబంధం ఉపాధ్యాయ సంఘం అనుకునే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ నుండి నిలబడుతున్న అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి తమ గెలుపే లక్ష్యంగా తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. పిఆర్టియు తెలంగాణ సంఘం నుండి నిలబడుతున్న అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ మద్దతు కోసం ప్రయత్నం చేస్తూ అనుకూల ఉపాధ్యాయ ఓటర్లను ప్రసన్నం చేసుకునే రీతిలో ఎలక్షన్లో గెలవాలని తన ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా అనుభవిజ్ఞులైన ఇండిపెండెంట్ అభ్యర్థులుగా మరికొందరు బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఇతర సామాజిక అభ్యర్థులు పోటీలో ఉండడంతో వారంతా తమ ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో నల్గొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఎలక్షన్ అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీ నడుస్తోందని భిన్న వాదనలు వినబడుతున్నాయి. **సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే ఆలోచనలో ఓటర్లు:** సమాజంలో ఉపాధ్యాయ వర్గం అత్యున్నతంగా ఆలోచించే సామాజిక వర్గంగా భావిస్తారు అలాంటి ఉపాధ్యాయులు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా తమకు నిత్యం సేవలందించే అభ్యర్థికే తమ ఓటును వినియోగిస్తారనే చర్చ కొనసాగుతుంది. ప్రధానంగా అభ్యర్థులు ఇస్తున్న వాగ్దానాలు ఎలాంటివైనా ఎన్ని ఇచ్చినా నెరవేరేటివి ఏమున్నా నెరవేరనివి ఏమున్నా తాము ఉద్యోగంలో ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగి తమకు ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పట్ల తామకు ఎల్లవేళలా న్యాయసమ్మతమైనటువంటి అంశాల పట్ల సత్వరమే సమస్య పరిష్కారం చూపే విధంగా ప్రయత్నించే వ్యక్తిత్వం ఉన్న అభ్యర్థిని ఎన్నుకునే దిశగా ఓటర్లు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థులుగా ఉన్న వారు గతంలో ఏం చేశారో గెలిచిన తర్వాత ఏం చేస్తారో అనే అంశంపై సుదీర్ఘ చర్చ కొనసాగుతుంది. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్నవారు ప్రస్తుతం కొత్తగా బరిలో దిగుతున్న అభ్యర్థులు సైతం ఎవరికి వారే తాము ఏం తక్కువ కాదంటూ తమ అభ్యర్థివాన్ని ఖరారు చేసుకునే విధంగా ముందుకు వస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న అభ్యర్థులు తాము ఇంకా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సామర్థ్యం తమకుందంటూ ముందుకు దూసుకుపోతున్నారు. మేమేం తక్కువ కాదంటూ తమ అభ్యర్థిత్వానికి ఓటు వేయాలంటూ హోరాహోరిగా పోటీపడుతున్న నూతన అభ్యర్థులు ఉన్నారు ఇండిపెండెంట్లు సైతం ఎమ్మెల్సీ బరిలో నిలుస్తూ గట్టి పోటీని ఇస్తామని మరి కొంతమంది ప్రచార ప్రక్రియలో ముందుంటున్నారు. నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకునే విషయంలో ఉపాధ్యాయ ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుండా ఆలోచించి తన ఓటు సద్వినియోగం చేస్తారా లేక అనాలోచిత నిర్ణయాలతో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారా లేక ప్రస్తుతం ఎన్నికల్లో ఎక్కువ ఓట్ల శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ఇతరులు ఏ సామాజిక వర్గం అభ్యర్థి వైపుకు ఎక్కువ మొగ్గు చూపిస్తారో అనే అంశాలను పక్కన పెడితే అమలు అయ్యే హామీల పట్ల చిత్తశుద్ధి కలిగి ఉపాధ్యాయ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి నిస్వార్థంగా సమస్య పరిష్కార కృషిలో ముందుండే స్వభావం కలిగిన అభ్యర్థులను ప్రాధాన్యత క్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఎన్నుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. **–(దాడిశెట్టి)**

## భవిష్యత్తు పునాదికి మరో అడుగు ముందుకేసిన వెంకటేశ్వర యాచరిస్ యాజమాన్యం

- కళాశాల నిర్మాణానికి 25 లక్షల రూపాయల చెక్కును షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్కు అందజేత..



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి20:** నిరుపేద విద్యార్థులకు షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వారా విద్యను అందించేందుకు భవిష్యత్తు పునాది తరాలకు విద్యను అందించేందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఒక అడుగు ముందుకు వేసి కళాశాల నిర్మాణాన్ని చేపడుతున్న క్రమంలో అదే తరహాలో కొందరు దాతలు సహకరించి పేద విద్యార్థులకు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని కళాశాల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు అదే తరహాలో గురువారం నాడు వెంకటేశ్వర యాచరిస్ యాజమాన్యం జనరల్ మేనేజర్ కేజీ ఆనంద్ మరియు ఫైనాన్షియల్ మేనేజర్ శ్రీనివాసరావు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు నూతన జూనియర్ కళాశాల నిర్మాణానికి 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి అల్వాల్ రెడ్డి రవికుమార్ లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా...



**తొలిఅక్షరం/ఫిబ్రవరి 20 (నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని2004-2005 పదవ తరగతి బ్యాచ్ మిత్ర బృందం మంద రవి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం వారి యొక్క దహన సంస్కారాలకు 33500 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనారోగ్యంతో మృతి చెందిన మంద రవి దహన సంస్కారాలకు చేయూతన అందించిన 2004-05 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల బృందం మంద రవి పరమానందించినారు అది తెలుసుకున్న టువంటి వారి యొక్క మిత్ర బృందం వెళ్లి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి. దహన సంస్కరాలు చేయడానికి మంద రవి కుటుంబం ఆర్థిక పరిస్థితిని గుర్తించి. విద్యార్థుల నుండి గురువుల నుండి. సేకరణ చేసిన 33500 రూపాయలు. వారి యొక్క కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమం.లో ఎస్. ఎస్.సి ఫ్రెండ్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ కే నాగార్జున ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి గూడూరు సందీప్. ఫ్రెండ్స్ అసోసియేషన్ కోశాధికారి ఆర్ హరీష్.ఎం రాజు,బి జగదీష్ ఎస్ రామకృష్ణ,కమ్మంపాటి కిరణ్,రుద్రోజు నరేష్,దండు వెంకన్న,అశోక్, కార్తీక్, కృష్ణ,కపిల్ తదితరులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ ఎన్నికల ప్రచారం



**తొలి అక్షరం/ఫిబ్రవరి 20, (చెన్నారావుపేట):** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగాగురువారం నర్సంపేటనియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని వివిధ హైస్కూల్ విద్యాలయాలను బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ మండల బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ ఆవరణలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కరపత్రాలను ఉపాధ్యాయుల సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని హైస్కూల్ విద్యాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వరంగల్ జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి, మండల అధ్యక్షురాలు బండి విజయ,చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, సిహెచ్ రంజిత్ ముదిరాజ్, కొడకండ్ల శ్యామ్,అనిల్,ప్రశాంత్, కృష్ణ మోహన్,మేడి రమేష్, ఆరె శిరీష, గోపు రమాదేవి,పద్మ సృజన,కవిత లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాంటిసోరి పాఠశాలలో పదవ తరగతి ఎఫ్.ఏ రికార్డుల పరిశీలణ



**తొలిఅక్షరం/ఫిబ్రవరి 20,(నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని మాంటిసోరి హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షలకి సంబంధించిన ఎఫ్.ఎ రికార్డుల పరిశీలన ప్రక్రియ జరిగినది. ఈసందర్భంగా... విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల ఎఫ్.ఏ రికార్డులను డి.మంగ్య రాజపేట ప్రధాన అధ్యాపకులు, ఎస్.సురేష్ స్కూల్ అసిస్టెంట్,ఏ.ప్రభాకర్ స్కూల్అసిస్టెంట్. ఇంగ్లీష్,అధ్యాపకులు విద్యార్థుల రికార్డులను పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమంలో మాంటిసోరి పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి,ప్రధాన అధ్యాపకులు,కుంభంరాజా పాపిరెడ్డి,కాపరబోయిన రమేష్,సారంగం తేజావత్.సామ్యూల్ మోరిస్,గన్నోజు ప్రవీణ్ కుమార్,బోనగిరి సుధాకర్,గొర్రె సుస్మిత,మాదారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# యాక్సిడెంట్‌లో గాయపడ్డ పేద బాలికకు ఆర్థిక సహాయం

● మరిపెడ మండల యాదవ సంఘం సమక్షంలో



**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 20:** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరఫున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్, రేఖ రమేష్ యాదవ్, కలంచెర్ల వెంకన్న యాదవ్, ఉడుగుల రాజు యాదవ్, మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్, మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం

● శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

● అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన... బండలాగుడు పోటీలు

● ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/కేశంపేట్, ఫిబ్రవరి20:** రంగారెడ్డి జిల్లా కేశంపేట గ్రామ పరిధిలోగల శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో కొలువైయున్న శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్బంగా కేశంపేట లో అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన మరియు బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఒంగోలు జాతి ఎద్దు బల ప్రదర్శన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పూజలు చేసి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ ఎద్దుల బండలాగుడు పోటీల కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జగదీశ్ గౌడ్, మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, యూత్ ప్రెసిడెంట్ మురళి, నక్క రాఘవేందర్, అనిమోని శ్రీశైలం, పోషమోని గణేష్, బైకని శేఖర్, మూడవత్ శంకర్ తలసాని ప్రవీణ్ రెడ్డి నక్క చింటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మగ్గం వర్క్‌లో రాణించాలి

● ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ డైరెక్టర్ సిస్టర్ సహాయ



**తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవ సంస్థ కో-ఆర్డినేటర్ ఏదునూరి రమేష్ అధ్యక్షతన ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవ సంస్థ సహకారంతోనే నెక్కొండ మండలంలోని మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ డైరెక్టర్ సిస్టర్ సహాయ హాజరై ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నెక్కొండ మండల మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ మగ్గం వర్క్ శిక్షణ 45 రోజులు నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ ప్రతి ఒక్కరు కాల వ్యవధిలోని ఏకాగ్రతతో శ్రద్ధగా నేర్చుకుని అనంతరం ప్రస్తుతం కాలంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న మగ్గం వర్క్ పైన స్వయంగా ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆత్మగౌరవంతో జీవించాలని, మహిళా సహకారిత సంఘాలని సూచించారు.శిక్షణ అనంతరం ప్రతి సభ్యురాలికి విలువైన సర్టిఫికెట్ తో పాటు ఉపాధి మార్గాలను చూపుతామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మార్త లావణ్య,ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్,ఈదునూరి రమేష్ ప్రతినిధులు గుల్ల, జ్యోతి నాగశ్రీ శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డంతా గుంతలే.. నర్సంపేట మార్కెట్ 17వ వార్డు రోడ్డుకు మోక్షమెపుడు..?



**తొలి అక్షరం/ఫిబ్రవరి20,(నర్సంపేట):** నర్సంపేట రైతు మార్కెట్ సమీపంలో ఉన్న 17 వ వార్డు మట్టి రోడ్ అడుకో గుంత..గజానికో గొయ్యిలా మారాయి. గతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది.వర్ష కాలం వస్తే రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో.. ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు.అంతర్గత రోడ్ల దుస్థితి ఘోరంగా మారింది. చినుకు పడితే చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలకు ఉన్న రోడ్లు దెబ్బతింటే.. కంకర తేలిన రహదారుల్లో ప్రయాణం అంటేనే వాహనదారుల్లో వణుకు వస్తోంది. రాత్రి వేళ గుంతలు పడిన మార్గాల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అంతే కాకుండా సైడు కాల్వలు సరిగా లేక అక్కడ ఉన్న వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు వెంటనే అధికారులు స్పందించి సీ సీ రోడ్, సైడ్ కాల్వలు వేపివ్వాలని అక్కడ ఉన్న వార్డు ప్రజలు కోరుచున్నారు.

# అధికారులు సమన్వయంతో కలిసి జాతరకు ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్ నగేష్



**తొలి అక్షరం/పాపన్నపేట, ఫిబ్రవరి 20:** ఏడుపాయల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే మహ జాతర ఉత్సవాల ఏర్పాట్లు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కలిసి పనిచేసి 24 వరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.. ఈ నెల26 నుండి 28 వరకు జరిగే మహా శివరాత్రి జాతర కు లక్షలాది భక్తులు తరలి రానున్న తరుణంలో భక్తులకు సౌకర్యాల కల్పన దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కలిసి పనిచేసి ఏర్పాట్లు చేయాలన్నారు. గురువారం ఆయన ఏడుపాయల ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు సరిపడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సరిపడ షామియానాలు ఉండే విధంగా చూడాలన్నారు జాతర పరిసరాల్లో మరిన్నీ తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వృద్ధులు, నడవలేని వారికి ఇబ్బంది కలుగకుండా పార్కింగ్ నుండి రాజగోపురం వరకు బ్యాటరీ ఆటోలు ఏర్పాటు చేయాలని. క్షేత్ర పరిసర ప్రాంతాల్లో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని. వాహనాల నిలుపుదల కోసం ఏర్పాటు చేసిన స్థలం వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఆలయం వద్ద శాశ్వతవసతులుకల్పించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ నెల 24 వరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. అంతకన్న ముందు ఆయన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . వీరికి ఆలయ సిబ్బంది శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, తదితరులున్నారు.

# విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి అవగాహన కార్యక్రమం

● అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు



**తొలి అక్షరం/కొందుర్గు, ఫిబ్రవరి20:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ లో కంటి పరీక్షలకు వచ్చిన కొందుర్గు కేజీబీవీ విద్యార్థినిలకు హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు పౌష్టిక ఆహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత అనేది, ఒక వ్యక్తి తన శరీరము మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయము లేవంగానే కాలకృత్యాలు తీర్చుకొని, ప్రతి రోజు ఉదయము మరియు సాయంత్రము పళ్ళు తోమడము మరియు నోటిని శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ప్రతిసారి భోజనం కు ముందు మరియు వాష్ రూమ్ తర్వాత చేతులను కచ్చితంగా సబ్బుతో కడుకోవాలని, ప్రతిరోజు ఉతికిన దుస్తులు ధరించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వారంలో రెండు సార్లు తల స్నానం కచ్చితంగా చేయాలని హెల్త్ ఎడ్యుకేట్ జె. శ్రీనివాసులు తెలియజేశారు.తదుపరి పౌష్టికాహారం అనేది మన శరీరానికి కావలసిన అన్ని పోషకాలను అందించే ఆహారమని చెప్పారు. మనము తీసుకునే ఆహారం సమతుల ఆహారమై ఉండాలని, అందులో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు మరియు మినరల్స్ ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. **పౌష్టిక ఆహారము తీసుకోవడంవలన ప్రయోజనాలు ..** 1). శరీరానికి బలము మరియు శక్తిని అందిస్తుందని 2).శరీరానికి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని3). శరీరములో పోషకాల సమతుల్యతను కాపాడుతుందని4). వయస్సును నిరోధిస్తుందని5). శరీరమును కొవ్వులను తగ్గిస్తుందనిహెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు విద్యార్థులకు తెలియజేశారు.పౌష్టిక ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు మరియు ఆకుకూరలు తీసుకోవాలని, పెరుగు, పాలు, మరియు గుడ్లు వంటి ప్రోటీన్ కలిగిన ఆహారాలు తీసుకోవాలని, జె.శ్రీనివాసులు తెలియజేశారు. ఎవరైతే పౌష్టికాహారం తీసుకుంటే వారి శరీరము ఆరోగ్యంగా బలంగా దృఢంగా తయారవుతుందని, ఎప్పుడైతే ఆరోగ్యంగా బలంగా ఉంటే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినచ్చుని నేర్చుకోవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రాగిణి, ఫార్మర్ సిస్టర్ అన్నపూర్ణ, లోకనాథ్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రేమాభిమానాలను పొందుతున్న తెలుగు దినపత్రిక తొలి అక్షరం

● తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

● వరంగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి,విజయ్ క్లాత్ ప్రోప్రైటర్ డి.నాగ కిషన్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి20:** ప్రజల ప్రేమాభిమానాలను పొందుతున్న తెలుగు దినపత్రిక తొలి అక్షరం అని వరంగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి, విజయ్ క్లాత్ ప్రోప్రైటర్ డి.నాగ కిషన్ కొనియాడారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో గురువారం విజయ్ క్లాత్ స్టోర్ లో వరంగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి,విజయ్ క్లాత్ ప్రోప్రైటర్ డి.నాగ కిషన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ క్లాత్ స్టోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొల్లపల్లి గ్రామం గేటుపల్లి బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు మూడు అఖిల్ నాయక్-కల్పన కూతుర్ల పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మరియు నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మండల నాయకులు బక్కి కుమారస్వామి, ధోనికి రవి, గొల్లపల్లి గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షులు కత్తుల సదానందం, చంద్రుగొండ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంగని రాజు, రాజు,ఎగ్గడి భరత్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర కీలకం:సీఐ శ్రీధర్ రావు


- తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి20:** ప్రజాస్వామ్య వ్యవస్థ సమర్థవంతంగా సవ్యంగా కొనసాగాలంటే జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సీఐ శ్రీధర్ రావు అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ స్థానిక కమిషనరేట్ స్థానిక కార్యాలయంలో సీఐ శ్రీధర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....నాలుగో ఫిల్లరుగా పిలువబడుతున్న మీడియా పటిష్ఠంగా ఉంటేనే సమాజంలోని మిగతా వ్యవస్థలు స్పృహతో పని చేస్తాయన్నారు.

# హలో..బహుజన చలో హైదరాబాద్ కర పత్రం విడుదల

**తొలిఅక్షరం/ఫిబ్రవరి 20(నర్సంపేట):** నూతన రాజకీయ పార్టీ బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభ హలో బహుజన హైదరాబాద్ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మైదం జయపాల్, జన్ను సాంబయ్య, బుర్రి సాగర్,జీరో సెవెన్ అంకేశ్వర రమేష్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉద్దేశించి నూతన బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అడ్డ హక్ కమిటీ కన్వీనర్ జన్ను సాంబయ్య,మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోనే నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు అవసరమని భావించి తెలంగాణ రాష్ట్రంలోని బహుజన వర్గాల ప్రజలకు సాంఘిక ఆర్థిక రాజకీయ విద్యా ఉపాధి ఉద్యోగ సమాన అవకాశాలు కల్పిస్తూ మహనీయుల ఆశయాల పునాదుల మీద ఏర్పాటు చేసిన బహుజన రాజకీయ పార్టీ బహుజన వర్గాల బానిస సంఖ్యలను తెంచి ఆత్మగౌరవంగా జీవిస్తూ పాలకుల రాజకీయ మోసాలను ఎండ కడుతూ...గత 30 సంవత్సరాలుగా ప్రజలను మాయమాటలతో సాధ్యం కానీ హామీలతో పరిపాలన చేస్తూ ప్రజలను రాజకీయ ఆర్థిక అణిచివేతలకు కురిచేస్తున్న పాలకుల కుట్రని ఎండ కడు తెలంగాణలోనే భూమిలేని ప్రతి పేదవారికి సొంత భూమి ఉపాధి ఉద్యోగాలు ఆర్థిక రాజకీయ సమానత్వ సాధన ఏకైక లక్ష్యంగా ఉమ్మడి రాజకీయ జెండాతో ముందుకు పోవాలని లక్ష్యంతో ఈ పార్టీని ఏర్పాటు చేస్తూ వచ్చే నెల మార్చి 12న హైదరాబాద్ సుందర విజ్ఞాన కేంద్రంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కరపత్రికి చేయడం జరిగినది ముఖ్యంగా ఈ సభకు రాష్ట్రంలోనే బహుజన మేధావులు కవులు కళాకారులు విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.పాల్గొన్నవారు బహుజన్ రాజ్యాధికారం పార్టీ తెలంగాణ రాష్ట్ర అడ హక్ కమిటీ కన్వీనర్ జన్ను సాంబయ్య,కో కన్వీనర్ బుర్రి సాగర్, జీరో సెవెన్ అంకేశ్వర,రమేష్ సీనియర్ న్యాయవాది,మైదం జయపాల్, శ్రీరాముల పైడి,నక్క బిక్షపతి,బుర్రి కుమార్ స్వామి పాల్గొన్నారు





## ప్రజలకు నిజాలను తెలియజేయడంలో జర్నలిస్టులు ముందు వరుసలో ఉంటారు

**- తొలి అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ: సీఐ రమేష్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి20:** ప్రజలకు నిజాలను తెలియజేయడంలో జర్నలిస్టులు ముందు వరుసలో ఉంటారని సీఐ రమేష్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు ఆధ్వర్యంలో గురువారం మన్నూరు పోలీస్ స్టేషన్ స్థానిక కార్యాలయంలో సీఐ రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడు తూ...ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎన్నో కష్టాలకోర్చి జర్నలిస్టు నిజాలను సమాజానికి అందిస్తూ సేవ చేస్తున్నారని ప్రశంసించారు.

## తొలి అక్షరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్సై

**- తొర్రూర్ ఎస్సైలు జి.ఉపేందర్,రాంజీ నాయక్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),ఫిబ్రవరి20:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ ఆధ్వర్యంలో గురువారం తొర్రూరు పోలీస్ స్టేషన్ స్థానిక కార్యాలయంలో తొర్రూర్ ఎస్సై లు జి.ఉపేందర్, రాంజీ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టు లు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు,కరాటే విద్యలతోనే ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసం

**- ఆడపిల్లలకు కుంగ్ ఫు, కరాటేతోనే భద్రత**

**- ప్రతి విద్యార్థి కుంగ్ ఫు , కరాటే పై ఆసక్తి పెంపొందించుకోవాలి: ఎస్సై సుశీల షాద్ నగర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి20:** సమాజంలో ఆయా రంగాలలో మహిళలూ ఉన్నత రంగాలలో రాణిస్తూ దేశాన్ని ఏలే స్థాయికి చేరుకున్నారు. కానీ నేటి సమాజంలో కొందరు మహిళలూ తమను తాము రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అలాంటి సమస్యకు చెక్ పెట్టేందుకు కుంగ్ ఫు , కరాటే వంటి యుద్ధ కళలు ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ద్వారా తమను తాము రక్షించుకునే నైపుణ్యాన్ని అందిస్తాయి. విపత్కర పరిస్థితులలో ధైర్యంగా వ్యవహరించి, తమను తాము రక్షించుకోవడంలో యుద్ధ విద్యాలు కీలకంగా ఉపయోగపడతాయి.ఈ కళలు శిక్షణ తీసుకోవడం ద్వారా మానసికంగా కూడా బలపడతారు. ఒత్తిడిని తగ్గించుకోవడం, ఏకాగ్రతను పెంపొందించుకోవడం మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం,ఆడపిల్లల వ్యక్తిత్వ వికాసానికి, సమాజం లో వారి స్థాయిని పెంచడానికి కూడా దోహద పడతాయి. ప్రతి తల్లితండ్రులు తమ తమ ఆడపిల్లలను కుంగ్ ఫు నేర్పించి వారిని శక్తివంతులుగా తయారయ్యేలా చూడాలి. షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్వర్యంలో ఎంతోమంది ఈ కళను నేర్చుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎన్నో పథకాలు సాధించారు. కావున మీరు కూడ నేర్చుకొని ఆత్మవిశ్వాసం తో దృడంగా ఉండాలి.





# మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించిన రాఘవేంద్ర కాలనీ వాసులు

**● మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహాకి వీడ్కోలు సమావేశం ● ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్ ● సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డు సభ్యులు వావిలాల సుజీవన్ ● ఘనంగా సన్మానించిన రాఘవేంద్ర కాలనీ వాసులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి20:** భారీ మెజారిటీ ఇచ్చారు, మీ సంతోషానికి అభిమానానికి తగ్గట్టుగానే వార్డులో 11 కోట్ల రూపాయలతో పనులు పూర్తి చేసి, ఇంకా మూడు కోట్ల రూపాయల పనులను శాంక్షన్ చేయించినందుకు, ఈ ఐదు సంవత్సరాలలో వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారు నాకు ఇచ్చిన విజయానికి కొంతలో కొంతైనా రుణం తీర్చుకునే అవకాశం లభించిందని వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించి వార్డులో ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కలుగజేసినందుకు షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ వీడ్కోలు సమావేశంలో తెలియజేశారు. గత నెలలో మున్సిపాలిటీ సభ్యుల పదవి కాలం ముగియడంతో రాఘవేంద్ర కాలనీ వాసులు తమ కౌన్సిలర్ కు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయగా, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ కొందుటి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, టీఆర్ఎస్ నాయకుడు వావిలాల సుజీవన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాజీ చైర్మన్ మాజీ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లను ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి సత్కరించారు.మాజీ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూషాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో అతి పెద్ద వార్డు రెండవ వార్డు అంటూ, రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ చాలా మొండి పట్టుదల కలిగిన మనిషి అంటూ, మున్సిపాలిటీ సమావేశాలలో కొట్లాడి మరి పనులు చేయించుకుందని ఒక వార్డు పరిధిలో 11 కోట్ల రూపాయల పనులు జరగడం మామూలు విషయం కాదని, ఇంత పెద్ద వార్డుకు మిషన్ భగీరథ నీళ్లు అందించడం చాలా గొప్ప విషయమని, 20 సంవత్సరాల కిందట తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు కేవలం బోరు మోటార్లపై ఆధారపడి నీటి సరఫరా చేసేవారమని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పుణ్యమా అని అన్ని వార్డులలో నిరంతరంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేశామని, అన్ని వార్డులలో ఎంతో గొప్పగా అభివృద్ధి పనులు చేశామని ఇంత గొప్పగా షాద్నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి చేయడానికి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ నిరంతరం వెన్నంటి ఉండి అడిగిన వెంటనే అన్ని పనులకు ప్రోత్సాహాన్ని అందించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్ మాట్లాడుతూవీడ్కోలు సమావేశం అనే కొత్త సాంప్రదాయానికి నాంది పలికిన న్యూ రాఘవేంద్ర కాలనీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలో సుమారు 62 బోర్లు వేయించామని, ఆ బోర్లన్నీ ఇప్పుడు నిరంతరాయంగా పనిచేస్తూ నీటి సమస్యను తీర్చుతున్నాయని, ఇంత పెద్ద రెండవ వార్డులో 11 కోట్ల రూపాయలతో పనులు జరిపించడం అంత చిన్న విషయం కాదని, ఈ విషయానికి సంబంధించి మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహను అభినందించాల్సిందే అని అన్నారు. ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలు తన కాంగ్రెస్ పార్టీలో పని చేశానని ఆ కాలంలో మొత్తం తాలూకాకు కూడా 11 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరగకుండెవని, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కోట్ల రూపాయల పనులు జరగడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అని అన్నారు. వీడ్కోలు సమావేశం అనే కొత్త సాంప్రదాయానికి నాంది పలికిన కాలనీ మహిళా మణులకు కాలనీ వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.బిఆర్ఎస్ నాయకుడు, కాలనీ వాసుడు వావిలాల సుజీవన్ మాట్లాడుతూ వీడుకోలు సమావేశం సందర్భంగా ముఖ్య అతిథులుగా ఆహ్వానించి సన్మానించినందుకు కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కాలనీ వాసుడైనందుకు తనకు చాలా గర్వంగా ఉందని ఒకప్పుడు కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశామని, అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కాలనీలో బోర్లు ఏర్పాటు చేసి నీటి ఎద్దడి నివారణకు నా వంతు సహకారం అందించాలని అన్నారు. ఒకప్పటి నీటి ఎద్దడి సమస్య ఇప్పుడు లేదని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ నీటి ఎద్దడి తీరిందని ప్రస్తుతము మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సంపూర్ణంగా నీరు అందుతుందని వార్డులో ఇంత గొప్పగా అభివృద్ధి పని చేసిన మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ ముదిరాజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలిపించి వార్డు ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం తనకు కలిగించినందుకు వార్డు ప్రజలకు మరియు ముఖ్యంగా మహిళా మణులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఐదు సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలు పూర్తిగా కరోనా మహమ్మారి వలన కోల్పోయామని, తమ కుటుంబం పూర్తిగా కరోనా మహమ్మారి బారిన పడి కూడా వార్డులో అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా తన భర్త తన వెంట ఉండి ఎంతో ప్రోత్సహించాడని, అందుచేతనే వార్డులో 11 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేయగలిగానని, ముఖ్యంగా ప్రభుత్వ దవఖాన ఎదురుగా నుండి శ్రీనగర్ కాలనీ వరకు కాలనీలో అతిపెద్ద రోడ్డు వేయగలిగామని, ఇందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు, మాజీ చైర్మన్ నరేందర్ కు, మాజీ వైస్ చైర్మన్ ఎం ఎస్ నటరాజన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఐదు సంవత్సరాల కాలం పాటు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వార్డు సభ్యుల సహాయ సహకారాలు తీసుకుని ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఇంకా మూడు కోట్ల రూపాయలు శాంక్షన్ అయినాయని ఇంకా కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని, వాటిని కూడా కచ్చితంగా పూర్తి చేస్తామని అన్నారు. వీడుకోలు సమావేశం సందర్భంగా రాఘవేంద్ర కాలనీ పెద్దలు మాట్లాడుతూ చెట్ల పావని నరసింహ కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత ఊహించిన విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి సరఫరా చేయించారని, వార్డులోని అన్ని కాలనీలో మట్టి పై నడవకుండా మొత్తం సిసి రోడ్లు వేయించారని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఎవరికి ఏ సమస్య వచ్చినా వారే ముందుంటారని, రాజకీయ లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా వార్డు సభ్యులందరితో కలిసిపోయి కలిసి కట్టుగా పనులు చేస్తారని ఇప్పటికిప్పుడు ఎలక్షన్లు వస్తే మళ్లీ మా కౌన్సిలర్ నువ్వేనమ్మ అంటూ పోటీపడి పూలదండలు వేసి శాలువాలు కప్పి మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ ముదిరాజ్ ను కాలనీ మహిళలంతా ఘనంగా సన్మానించారు.రాఘవేంద్ర కాలనీ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు కాశన్న టీచర్, నాగేశ్వర్ టీచర్, రాజశేఖర్ శర్మ, డిప్యూటీ ఎమ్మార్వో నర్సింలు, రిటైర్డ్ కానిస్టేబుల్ గురుప్రసాద్, జర్నలిస్టు మహేష్ బైరమోని, గుడ్డు యాదవ్, సల్ల మహేష్, బుచ్చిబాబు, ఎండి ఖాన్, శ్రీనివాస్ ముదిరాజ్, సల్ల శ్రీను, రవి టీచర్, ర్యాకల కృష్ణ ముదిరాజ్, రాయల్ అజయ్, వాటర్ వెంకట్, ర్యాకల ఈశ్వర్, కుమ్మరి రాజు, మరియు కాలనీవాసులు, మహిళా మణులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**




**మహబూబాబాద్, ఫిబ్రవరి.20:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగుణంగా సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ లు, ఎం.పి.డి.ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని సంక్షేమ వసతి గృహాలను రానున్న మూడు రోజులు హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ ల సమన్వయంతో విస్తృతంగా సందర్శించి రోజు వారీ నివేదికలను అందజేయాలి.ఇందులో భాగంగా హాస్టళ్ళలో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి వండే భోజనం శుచిగా శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల మెరుగైన భోధనకు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఖచ్చితమైన మెనూ పాటించాలని, నిత్యావసరాల సరుకుల యొక్క నాణ్యతలను పరీక్షించాలని అన్నారు పారిశుధ్య సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో సాంక్షన్ అయి ఉన్న పనులను ఏజెన్సీ వారితో మాట్లాడి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు 100% హాజరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులలో వెనుకబడి ఉంటే వారిని గుర్తించి నిపుణులతో ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పించాలన్నారు.జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో చదివే విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు రాత్రి వేళల్లో బస చేసి విద్యార్థుల యొక్క సమస్యలను ప్రత్యేకంగా విని, వారితో మాట్లాడి వారి ఆరోగ్యంపై వివరాలను కనుగొని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు.అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు సంక్షేమ హాస్టల్లో మండల స్థాయి సమావేశాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఆదరపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేసే నిత్యవసర సరుకుల ఏజెన్సీ వారితో మాట్లాడి నాణ్యమైన సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కచ్చితంగా హాస్టల్లో ఉండి విద్యార్థులను ఉదయం 5 గంటలకు మేల్కొల్పి చదివే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ సమావేశంలో సంక్షేమ హాస్టళ్ళ స్పెషల్ అధికారులు జడ్పీ సీఈవో పురుషోత్తం డిఆర్డిఓ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఏ డి సర్వే లాండ్స్ అధికారి నరసింహమూర్తి డి హెచ్ ఓ మరియన్న, డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాం, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, డిఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, మండలాల హాస్టళ్ళ స్పెషల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్‌లో వర్ష ఫుడ్ కోర్ట్ ప్రారంభం

**● ప్రారంభించిన పండుగ సాయన్న బంధువులు ● యువత స్వయంకృషితో ఎదగాలి ● తాలూకా ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి20:** యువత స్వయంకృషితో ఎదగాలని, సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని ముదిరాజ్ సంఘం తాలూకా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ అన్నారు. ఈరోజు షాద్ నగర్ పట్టణంలో పండుగ సాయన్న బంధువులు వర్షా ఫుడ్ కోర్ట్ ప్రారంభించారు. వర్ష ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన సందర్భంగా షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు , శ్రీధర్ వర్మ ముదిరాజ్ మరియు యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ వారిని అభినందించారు. యువత స్వయంకృషితో ఎదగాలని ఇది సమాజంలో ప్రతి ఒక్కరు, సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని శ్రీధర్ వర్మ అన్నారు. వర్ష ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన నాగేష్ పండుగ యాదయ్య, నర్సింలు శ్రీశైలం శీను అభినందించిన, షాద్నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం పూజా కార్యక్రమంలో పాల్గొని వారిని సంఘం తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్ గౌరవ సభ్యులు పైలయ్య అంజయ్య చింతగూడెం పాల్గొన్నారు.

# మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ : సమంత



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.

# అల్లుఅర్జున్‌కు మరో ఘనత

## • ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్" పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ చెప్పిన కొన్ని విషయాలు.."ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే




నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. ఈ ఇంటర్వ్యూలో బన్నీ ఇంకేం చెప్పుకొచ్చాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.

# ఆసక్తిరేపుతున్న ఓదెల-2



టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.




# దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

## • ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..

బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.





# రామ్‌చరణ్‌తో నటించనున్న రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతున్నది. 'పుష్ప–2'తో గత ఏడాది పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఈ సొగసరి తాజాగా 'ఛావా' సినిమాతో మరో సూపర్‌హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. 'ఛావా' సినిమాలో ఈ భామ అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక మందన్న తాజాగా తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం రామ్‌చరణ్ ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఈ సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో నటించనున్నారు రామ్‌చరణ్. 'రంగస్థలం' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాల్ని పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌పై దృష్టి పెట్టారు దర్శకుడు సుకుమార్. గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబృందం ఉందని తెలిసింది. చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకూ కలిసి నటించలేదు. దీంతో వీరిద్దరి జోడీ కొత్తగా ఉంటుందనే ఆలోచనలో దర్శకుడు సుకుమార్ ఉన్నారని అంటున్నారు. అయితే ఈ సినిమా పట్టాలెక్కడానికి ఇంకా చాలా సమయం ఉండటంతో కథానాయిక విషయంలో లెక్కలు మారే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఎక్కువ శాతం రష్మికకే అవకాశాలున్నాయని ఫిల్మ్ సర్కిల్స్‌లో టాక్ నడుస్తున్నది.